# ఎస్. గోవింద రాజులు

# సంసార సంగీతం



భర్త ఇంటికివచ్చేసరికి శారద తన ఒడ్లెట్ కి ఒకరూపాన్ని ఇచ్చింది.

"ఏమిటీ అంత సీరియస్‌గా వ్రాస్తున్నావ్ ! కొంపతీసి నీవు రచయిత్రి అవుతున్నావా ? ఆంధ్ర పాఠకుల-పాపం శమించుగాక" క్రిష్ణ నవ్వుతూ అన్నాడు.

శారద కోపంగా భర్తవేపు చూసింది.

"మా రచయిత్రులు మీ రచయితలని డామినేట్ చేస్తున్నారని మీ మగాళ్ళ ఏడుపు" వుక్రోషంగా అంది.

"అంతకోపంవలదే లలనామణీ మీ రచయిత్రుల హీరోల వర్ణన వింటూవుంటే... సారీ చదువుతూవుంటే ఇటువంటి పురుషుడికి భార్య కాలేని జన్మంబు ఏలా అనే విరహంబుకలిగి ఆత్మహత్య చేసుకోవాలనిపించే కోరిక పురుషులకే కలుగుతుంది. పాపం స్త్రీల తాపం..." కవ్వింపుగా అన్నాడు.

వాదనలోకిదిగితే వ్యవహారం ఎక్కడి తేలుతుందో చెప్పలేముకాబట్టి శారద మూతి మూడు వంకర్లుగా తిప్పింది తన వ్యతిరేకతని ప్రదర్శిస్తూ.

"సరే ! ఏమిటీ సీరియస్‌గా వ్రాస్తున్నావ్" సాధారణంగా ప్రశ్నించాడు.

"పిల్లల పుట్టినరోజులు దగ్గరపడుతున్నాయి కదా ! వాళ్ళకి బట్టలుతీయాలని...." నసిగింది.

"ఇంకా నెలరోజులు వుందికదోయ్"

"వుంది, ఇప్పుడే బట్టతీసి టైలర్ దేవుడికి సమర్పించి రోజూ దర్శనంచేసుకొంటూవస్తే, బర్త్‌డే తెల్లారి తలంటుపోసి తువ్వాలుచుట్టి, పరిగెడితే గుండీలు కుట్టకుండా మనమొహాన వేస్తాడు అప్పుడు గుండీలు కుట్టో లేక పిన్నీసులు తగిలించో వాళ్ళకి తగిలించాలి" అభినయంతో అంది.

"శారూ ! ఈ బాధలన్నీ నాకూ తెలుసూ ! వాడికి ఇచ్చినదగ్గరనుండి నాకు అదో ఎక్స్‌ట్రా డ్యూటీ. అందుకని ఈ తలనొప్పులేవీ లేకుండా రెడీమేడ్ కొనేద్దాం" చిటికవేస్తూ అన్నాడు.

శారద నిలువుగుడ్లని వేసింది.

"ఏమ్ నాటీ ఏమిటీ ?" నెత్తి మీద మొట్టాడు.

"సారీ ! కొనబోతే కొరివి. అమ్మబోతే అడవి అన్నట్టు అవి చాలా ఖరీదుగావుంటాయి కొన్నతరువాత కుట్టు వూడుతుంటాయి. చాల అసహ్యంగా తయారవుతాయి రెడీమేడ్ మనం కొనలేం" అన్నది తల అటూ ఇటూ వూపుతూ

భార్య మాటలకి క్రిష్ణ చాల సీరియస్ అయిపోయాడు.

పెండ్లి కాకముందు శారద జాబ్ చేసేది. పెండ్లి అయినతరువాత రిజైన్ చేసేసింది.

"జాబ్‌కి ఎందుకు రిజైన్ చేశావ్ ?"

"నాకు అవసరంలేదు కనుక" శారద సమాధానం ఇచ్చింది.

"ఏం ? ఎందుకవసరంలేదు ?" ప్రశ్నించాడు.

"ఉద్యోగం పురుష లక్షణం అన్నారు. నా మాట అయితే మానవ లక్షణం అంటాను. ఆర్థికావసరాలని ఎదుర్కోవడానికి స్త్రీ పని చేయాలి. ఆ అవసరంలేని స్త్రీ అనవసరంగా జాబ్ చేసి దేశంలో నిరుద్యోగ సమస్యని తీవ్రతరం చేయకూడదు"

"నీకు అనవసరంఎందుకైంది. నీజీతం నా జీతం కలిస్తే ఒకటిన్నగ వెయ్యి అవుతుంది. దర్జాగా వుండవచ్చుకదా !" క్రిష్ణ అన్నాడు

"మనం దర్జాకోసం చూస్తే... గానీ

**అది ఎంతటి చెడ్డమాటో తెలియని వయసు బాబుది అనిపించేవా ఎ లేక రోడుమీద పిల్లలతో ఆటలకి చేరివుంటారు వారు అనుకునే మాట విని దాన్ని తనమీద ప్రయోగించేశాడు ఇలాగే వదిలేస్తే బాబు భవిష్యత్తు సర్వనాశనం అయిపోతుంది. క్రిష్ణకి చాల అశాంతిగా వున్నది**



కేవలం ఆ జీతంమీదే అర్థాకలితో వుండే వాళ్ళు లక్షల్లో వున్నారు. అటువంటివారికి నావంటివారు అడ్డుకదా! మనయిద్దరికీ మీసంపాదన చాలు" శారద అన్నది.

శారద అభిప్రాయాలు క్రిష్ణకి నచ్చలేదు. పెండినాటికి శారద జాబ్ చేస్తుందని తెలిసి క్రిష ఎన్నో వూహించుకొన్నాడు. బ్యాంకు లోన్ దాంగా యిల్లు, ఫర్నిచరు అన్నీ కొని, శారద జీతాన్ని అప్పుగ్రంథం జమచేదామని ప్లాన్ వేసుకొన్నాడు. అయితే శారద అభిప్రాయాలు అతనికి పూర్తిగా వ్యతిరేకంగా వున్నాయి. నెమ్మదిగా చెప్పి వొప్పించవచ్చులే అని తాత్కాలికంగా అప్పుడు వూరుకొన్నాడు. తరువాత నానీ బుజ్జీల రాకల హడావుడిలో ఆ కోరికని వాయిదా వేయవలసి వచ్చింది.

ఇప్పుడు పిల్లలిద్దరూ కిండర్ గార్డెన్ స్కూలుకి పోతున్నారు. శారద ఖాళీయే. క్రిష్ణ సమయం వచ్చినప్పుడంతా శారదని ఒప్పించాలని చెప్పిచూస్తూనే వున్నాడు. అయితే శారద ముందు వాదనలలో గెలవలేకపోతున్నాడు.

క్రిష్ణ తల్లి తండ్రి పల్లెలో వున్నారు. వారు బియ్యం, పప్పులు, మిరపకాయలు, కారం, సుప్పు, అప్పడాలు, వడియాలు, పచ్చళ్ళు, నెయ్యి సంవత్సరానికి సరిపడా పంపిస్తారు. శారదకి యిచ్చిన కట్నం ఫిక్సెడ్ డిపాజిట్‌లో వుంది. దానిమీద వడ్డీ నెలకి 230 రూపాయలు వస్తుంది. నిజానికి చింతలేనిసంసారం. అయితే సిటీ కాపురాలు కావడం వలన వెనక్కి తిరిగి చూడకుండా విచ్చలవిడిగా ఖర్చుచేయడానికి వుండదు అంతే.

"నీవుకూడా జాబ్ చేస్తే మనం లావిష్‌గా ఖరు చేయవచ్చుకదా!" అని క్రిష సందర్భం దొరికినప్పుడల్లా అంటూనే వుంటాడు.

"లంకలమేత, గోదావరి యీతలా అవుతుంది" అని శారద పగలబడి నవ్వుతుంది. క్రిష్ణకి ఆ నవ్వు కోపం తెప్పిస్తుంది.

ఒక్కొక్కసారి శారద వాదనలో నూ నిజం లేకపోలేదు అని అనుకుంటూవుంటాడు.

"వివాహం అయిన స్త్రీ వుద్యోగం చెయ్యటం అంటే అది తపస్సుపరిసితే అయితే ఆమె తన బాధ్యతలని మాత్రం దేన్నీ సక్రమముగా నిర్వర్తించలేదు ఎందుకంటే సంసారంఅంటే

మీకు బేబి/బాబు కావాలా



స్త్రీసంజీవి నెం 2 సంతాననిధి

ఆపరేషన్. ఇతర వెదశీ చికిత్సలతో విరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగశీతాపత్రములు గలవు. స్త్రీ పురుష సంధాశీదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం,**

రామాలయంవీధి, తెనాలి—2. | 2వ లైను కేదారేశ్వరపేట విజయవాడ—

**రచయితలకు విజ్ఞప్తి**

తెలుగులో మొదటిసారిగా 1000 కథలతో, అద్భుత కథా సంకలనాలు ప్రచురించాలనుకుంటున్నాము ! యువరచయితలు తమ కథలు 10 పేజీలకు మించకుండా ఏప్రియల్ 15వ తేదిలోపు పంపవచ్చు. ప్రచురించిన ప్రతి కథకు పారితోషికం ఇవ్వగలము.

**SNEHA SAHITI**
Sivalayam Street, Vijayawada-520001.
VTS/S/81

అనేకానేక రకాలైన బాధ్యతలు వుంటాయి. ముఖ్యమైన బంధువులొచ్చారనుకోండి, ఎళ్ళని వదిలి ఆఫీసుకి వెళ్ళిపోవాలి. వెళ్ళడానికీమ సు వొప్పదు. వెళ్ళకపోతే ఆఫీసరు వూరుకోడు. పిల్లలకి జ్వరం గట్రా వచ్చిందనుకోండి. అప్పుడే ఇన్‌స్పెక్షన్ వచ్చికూర్చుంటుంది. అటు పిల్లల్ని చూచుకొన్నట్లుకాదు. ఇటు ఆఫీసు పని సరిగ్గా చేయలేం తరువాత ఆఫీసరుతో చీవాట్లు. అయిందా ? ఇల్లు పనివాని చేతికి వదిలివెళ్తాం కాబట్టి దాని ఋష్టారాజ్యం.

అది ఎంగిలిచేసి తినగా మిగిలిందే మనం మన పిల్లలూ తినాలి. బయటకి వెళ్ళే స్త్రీకి నాలుగు మంచి చీరలు వుండాలి ఆఫీసుకి వెళ్ళిరావడానికి ట్రాన్సుపోర్టు ఛార్జెస్ కావాలి పై ఖర్చులుకి వుండాలి. అంటే దేవుళ్ళచందాలకి పెళ్ళిళ్ళ చందాలకి కాఫీలకి ఇలా యీ ఖర్చులన్నీపోనూ మిగిలేది కేవలం అసంతృప్తిమాత్రమే" అని అంటూ వుంటుంది.

ఇదేకాదు, ఇటువంటి వాదనలు చాలచాల చేస్తుంది. క్రిష్ణకి ఆ వాదనలని ఖండించే శక్తి లేక తాత్కాలికంగా కోపంతో సరిపుచ్చుకుంటూ వుంటాడు.

ఈ మధ్య ప్రతి చిన్న అవసరానికీ క్రిష్ణ సాధింపు అధికం అయిపోయింది. శారదని చిన్న చూపు చూడసాగాడు.

"ఇటువంటి మగవాళ్ళ కోసమే వుమన్స్ లిబ్ బయలుదేరింది, అందుకే స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం కావాలంటున్నది" అని అనుకుంటున్నది శారద భర్త. సాధింపులు చిరాకు కలిగించినప్పుడంతా.

ఇప్పుడు పిల్లల బట్టల విషయం రాగానే క్రిష్ణ మొఖం తిరిగి జేవురించింది. అయినా ఎలానో తమాయించుకొన్నాడు.

* * *

శారదా క్రిష్ణా పిల్లల్ని తీసుకొని షాపింగ్‌కి బయలుదేరారు. శారద చీప్ అండ్ బెస్టు అని తక్కువధరలో అందంగా వుండే డిజైన్ కోసం చాల శ్రమపడి తానులన్నీ వెతుకుతోంది.

శారద శ్రమకి జాలి సంగతి తరువాత క్రిష్ణ షాపువాళ్ళ ముందు చాల మొహమాటంగా వుంది.

"హల్లో..."

"హల్లో...."

శారద తల త్రిప్పి చూసింది. క్రిష్ణ కొలీగ్ విఠల్ అతని భార్య అనిత. ఇద్దరూ క్రిష్ణ పని చేసే ఆఫీసులోనే పని చెస్తున్నారు. అనితని చూసే క్రిష్ణ రోజు రోజుకి పిచ్చి ఎక్కిపోయి శారదని సాధించేది

"హల్లో మిసెస్ క్రిష్ణా ! శారీ సెలక్షనా ?" అనిత ప్రశ్నించింది.

"లేదండీ ! వచ్చే నెల మా పిల్లల పుట్టిన రోజులు" నెమ్మదిగా అంది.

"అగర్‌వాలా రడీమేడ్ షాప్‌లో ఫ్రాక్సు అవీ చాలా బావుంటాయ్, అక్కడ తీయలేకపోయారా ?" వుచిత సలహా పారేసింది.

"అవునండీ క్రిష్ణా ! అక్కడ బావుంటాయ్ ! మా బేబీస్ బర్తడేకి మేము అక్కడే తీస్తాం" విఠల్ అందుకున్నాడు భార్య మాటని.

"అలాగా ! నాకు తెలియదండీ ! అక్కడే పోయి కొంటాం" క్రిష్ణ ఇబ్బందిగా అన్నాడు.

"రడీమెడ్ అంటే నా కిష్టం వుండదండీ ! డబ్బుపోయి శనీ పట్టిందని. ఒక్క ఉతుక్కే



**గొప్ప**

"అరె నువ్వు ధనికోయావను కున్నానే." చాలాకాలానికి హటాత్తుగా కలిసిన మిత్రుడు పరమేశంతో జోగారావు అన్నాడు.

"అలాగని నీ కెవరు చెప్పారు ?" కోపంగా అడిగాడు పరమేశం.

"ఎవరూ చెప్పలేదు, కానీ నీగురించి చాలామంది గొప్పగా చెప్పుకుంటున్నారులే అందుకని."

—గజనీ శకుంతల (హైద్రాబాద్)

# అరెస్టు హీపు (జవాబు)

తన ప్రదర్శనని ఆపుచేయటానికి వచ్చిన పోలీసుల మనసులో ఏముందో— ఇనస్పెక్టర్ ఏం చెయ్యబోతున్నాడో తెలియని ప్రొఫెసర్ భయంకర్‌కి నిజంగా తెలివితేటలేనట్టేకదా !



## మోసం

తన భార్య మరో మగాడితో కలిసి వుండడం చూసిన భర్త విడాకుల కోసం కోర్టుకెక్కాడు.

"ఏమ్మా! నువ్వు నీ భర్తని మోసం చేశావుట నిజమేనా?" ప్రశ్నించాడు జడ్జి.

"కాదు! నా భర్తే నన్ను మోసం చేశాడు. ఊరికెడుతున్నానని చెప్పి వెంటనే తిరిగొచ్చేశాడు" సమాధానం చెప్పిందా భార్య.

–రజనీ శకుంతల (హైద్రాబాద్)

వెలా తెలా పోయి అసహ్యంగా వుంటుంది" శారద అన్నది.

"అదీ నిజమే ననుకోండి. అయినా క్లాత్ తీసి సెలరీ చుట్టూ తిరిగి వాళ్ళు సరిగ్గా కట్టక, అంతా వెధవ న్యూసెన్సు" విసుగ్గా మొహం పెట్టి అంది అనిత.

"మీరు శారీ తీయడానికి వచ్చారా?" మాట మార్చడానికి అన్నది శారద.

"వూరికే అలా బయలుదేరాం. వరే ఓ చీర తీసుకో అన్నారు. సరే అని వచ్చాను. రండీ! మీరూ సెలక్టు చేద్దురుగానీ" గర్వంగా అన్నది.

ఆవిడ బలవంతంమీద శారద వుండవలసి వచ్చింది.

బనారసీ జార్జెట్ చీర ఆవిడ సెలక్టు చేసుకొంది. దాని ఖరీదు నాలుగొందల యాభై. తరువాత వారి బలవంతంమీద అందరూ హోటలుకు వెళ్ళారు. అందరికీ కాఫీ టిఫిన్ బిల్లు ఇరవై అయింది. విఠల్ చెల్లించాడు.

శారదా క్రిష్ణా పిల్లలకి బట్టలు తీయకుండానే యింటి కొచ్చేశారు. దారమ్మట క్రిష్ణ రుస రుస మంటూనే ఉన్నాడు.

* * *

క్రిష్ణ ఆఫీసునుండి ఇంటికొచ్చేసరికి పిల్లలు మట్టిలో ఆడుతూ వున్నారు.

తండ్రిని చూడగానే "డాడీ" అంటూ చుట్టుముటారు. నాకు ఆకలి అంటే నాకు ఆకలి" అన్నారు ఇద్దరూ ఏకగ్రీవంగా.

క్రిష్ణని చూడగానే వరండాలో పత్రికలోని బొమ్మలు చూస్తున్న పనిమనిషి "అమ్మగారు మీరొస్తే మీకిమ్మన్నారు" అంటూ ఇంటి తాళాలు యిచ్చేసి వెళిపోయింది.

భార్య ఎక్కడ వెళ్ళి వుంటుందా? అని ఆలోచిస్తూ ఇంట్లోకి వెళ్ళాడు. టేబుల్ మీద లెటరు వుంది.

శ్రీవారికి,

మొదట్లో మీ రుసరుసలు నే పట్టించుకోలేదు. పెండ్లి అయి పిల్లలున్న స్త్రీ సంసారం, వుద్యోగం రెండూ నిర్వర్తించడం అన్నది చాల కష్టం అన్నది నా సహద్యోగినులనుచూసి గ్రహించుకొన్నాను కాబట్టే, మీరెంత చెప్పినా నేను జాబ్ చేయడానికి వొప్పుకోలేదు. కానీ మొన్న షాపింగ్‌కి వెళ్ళి వచ్చిన దగ్గర నుండి మీ ధోరణి భరింపరానిదిగా ఉన్నది. అందుకని ఈ పదిరోజులు చాల ప్రయత్నాలు చేయగా ఓ ప్రయివేట్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ లో ట్యూటర్‌గా జాబ్ దొరికింది. ప్రొద్దుట ఆరు నుండి పది వరకు, సాయంకాలం నాలుగు నుండి ఎనిమిదివరకు. ఈ రోజే వెళ్తున్నాను. మీకు చాల సంతోషం కలుగుతూ వుండి ఉంటుంది.

శారద





నూతన యవ్వనం పొందండి!
సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శుక్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖ లాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

డాక్టర్ మార్కండేయులు, ఆయుర్వేద భిషక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు
పార్కు రోడ్, గుడివాడ-521301. ఫోన్: 522 & 540

Surprise your guests with the instant marvels!




ORKAY®
INSTANT MIXES
Idli, Vadai, Jamoon, Jilebi Sambar, and Rasam Instant Mixes.

Marketed by:
KRISHNA AGENCIES,
Bangalore 560 004

ORKAY®
The Food Tempters...

Dattaram – KA1/82

డా॥ పి. వి. కె రావ్. B.A.
వైదళీవిద్వాన్ వైదాళీచారళీ సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు



హస్తప్రయోగం వరముల బలహీనత. శీఘ్రస్ఖలన ములకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్ 700-తెనాలి
ఫోన్ 1010.

Suvarna Agencies Vijayawada

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్త శంఖము అదలక్షమును కల్పించే శ్రేష్ఠమైన రాఖీ లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**

తెల్ల వెంటుకలు

డై అవసరంలేదు. మాఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపుతోఫికిమారిస్థిరంగావుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తుంది. మెదడుతో పనిచేసేవారికివరప్రసాదివి. పూర్తికోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి, పాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మాచికిత్స ప్రారంభించినవెంటనే మచ్చల రంగులో మార్పు కన్పిపిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు పాకెట్ పొందండి.

ప్రైవేట్ జబ్బు

స్వప్న స్ఖలనం. ఉన్నటువుండి అరచుట శుక్లనష్టం దురలవాట్ల వల్ల కలిగే ప్రమాదకర వ్యాధులలో బాధపడుతున్నారా? విజయవంతంగా చికిత్సకు పూర్తి వివరాలు పంపండి.

**SHYAM AYURVED**
**BHAVAN (5)**
**P.O. Katri Sarai (Gaya) 805 105**

ఆ లెటరు చదివి క్రిష్ణ ఎగిరి గంతేశాడు. ఉషారుగా ఈలవేసుకుంటూ పిల్లలతో వంట గదిలోకి వెళ్ళాడు టేబుల్‌మీద గిన్నెలని మూతతెరిచి చూస్తే టిఫిన్ చేసివున్నది. పిల్లలని బాత్‌రూములోకి తీసుకెళ్ళి వాళ్ళు కడిగి పౌడరు రాసి, ఈవెనింగ్ డ్రస్‌వేసి వాళ్ళకి టిఫిన్‌పెట్టి, తను తిని వాళ్ళకి బూస్టు ఇచ్చి తను కాఫీ తాగి, శారద వచ్చేసరికి చాల ఉషారుగా ఉన్నాడు సాయంకాలమే వండి పుంచిన అన్నాలు తినలేక నానాఅల్లరి చేసి పిల్లలిద్దరూ నిద్రపోయారు.

అప్పుడు ఉసూరుమని వచ్చింది శారద. చాల సంతోషంగా స్వాగతం పలికాడు క్రిష్ణ భార్యకి.

శారద నిట్టూర్చింది.

* * *

టేబుల్ మీంచి అన్నం గిన్నెని క్రిందికి ఒక తోపుతోశాడు బాబు

"రాస్కెల్ ఎందుకురా తోశావ్" ఒకటి అంటించాడు. బాబురాగం అందుకున్నాడు. బాబుతోపాటు పాపా ఏడుపు అందుకున్నది ఎందుకో అర్థంకాని భయంతో.

చాలవరకూ పిల్లల బాధ్యత క్రిష్ణమీద పడింది. పూర్వం అరె అంటే ఆగే పిల్లలు ఇప్పుడు అసలు చెప్పినమాటే వినడం లేదు. వాళ్ళ ఏడుపు భరింపరానిదిగా అనిపించి. చిరాకులో కొట్టడానికి మళ్ళీ చెయ్యెత్తాడు.

"గాం...గా తంతా" బాబు గట్టిగా అరిచాడు. క్రిష్ణ నిలువునా నిర్ఘాంతపోతూ చెయ్యి అలానే వుంచేశాడు.

ఏడుస్తూనే అక్కడనుండి వెళిపోయాడు బాబు.

క్రిష్ణ పాపని సమాధానపరచి అన్నం ఎందుకు వద్దని అడిగితే "ఎప్పులూ పప్పు చాలూ, వంకాయ కూరేనా, బంగాళదుంప కుర్మా, పూరీ, పుట్టు ఇవి అమ్మ చేయనే చేయదు" వూ‌వూ అంటూ ఏడుస్తూ చెప్పింది పాప.

అదీ నిజమే. ఈ మాటే తను శారదతో అన్నాడు.

దానికి శారద రెండుపూటలకి కలపివచ్చేది పప్పుచారు మాత్రమే. శీఘ్రంగా అయ్యేకూర వంకాయకూర. అందుకే ఆ రెండూ చేసేది అని అంది.

పూర్వంలా ఇల్లంతా నీట్‌గా వుండటంలేదు అంతా చెత్తచెత్తగా వుంటున్నది. తన షర్టు



క త్తెర

పెళ్ళికివెళ్ళిన ఒక మంత్రిగారు పెళ్ళి జరుగుతూండగానే నిదలోకి జారుకున్నారు. పెళ్ళి జరిగిపోయింది. వధూవరులు మంత్రిగారి ఆశీర్వాదం కోసం వచ్చారు.

మగత నిద్రలోవున్న మంత్రిగారిని ఎవరో తట్టిలేపారు. ఆయన కళ్ళు తెరిచేసరికి వధూవరుల వస్త్రాలను కలుపుతూ వేసిన ముడి కనిపించింది.

వెంటనే అటూ ఇటూ వెతకసాగం మొదలెట్టారు. "ఏం కావాలి" అడిగారు ఎవరో.

"కత్తిరేది ?" సీరియస్‌గా అడిగారు నిద్రమత్తు ఇంకా వదలని మంత్రిగారు.

—ఎ రజనీ శకుంతల (హైదరాబాద్)

లకి బటన్సు కుట్టేతీరిక అంతకన్నా కుదరటం లేదు.

పదిగంటలకి ఆదరాబాదరాగా వచ్చి రెండు మెతుకులు నోట్లోవేసుకొని పై పని చూసుకొని కొంచెం రెస్టుతీసుకొని సాయంకాలం టిఫిన్, రాత్రికివంటాచేసి వడిగెట్టాలి. ప్రొద్దుటలేచేసరికి వాళ్ళంతా నౌస్సులుగా వుంటున్నా. అయినా తప్పదు. అప్పటికి పిల్లలు లేవరు. రాత్రి ఎనిమిదన్నరకి వచ్చేసరికి నిద్రపోయివుంటున్నారు.

భార్యాభర్తలకి సరదాగా మాట్లాడుకొనే సందర్భమే కుదరడంలేదు. రాత్రి అయ్యేసరికి ఇద్దరికీ అలసటమీద నిద్ర. తెల్లవారి మళ్ళీ రొటీన్. పూర్వంలా అలా ఫ్రెండ్సుతో కొంచెంసేపు కాలక్షేపం చేసిరావడానికి క్రిష్ణకి అసలు కుదరడంలేదు.

ఈ సాధకబాధకాలన్నీ ఒక ఎత్తుఅయితే ఇందాక బాబు ఏమన్నాడు ?

అమాట వాడెక్కడ నేర్చుకున్నాడు ?

ఎంతమాట అన్నాడు?

అది ఎంతటి చెడ్డమాటో తెలియని వయసు బాబుది. అదిలించేవారులేక రోడ్డుమీద పిల్లలతో ఆటలకి చేరివుంటారు. వారు అనుకునే మాటవిని దాన్ని తనమీద ప్రయోగించేశాడు.



### లిఫ్ట్

పల్లెటూరి నుండి పట్నానికి వచ్చిన అప్పారావుని అక్కడ లిఫ్ట్ ఎంతగానో ఆకర్షించింది.

అప్పారావు చూస్తుండగా ఒక ముసలావిడ లిఫ్ట్ ఎక్కింది. లిఫ్ట్ పైకి వెళ్ళి కొంతసేపటికి కిందికి వచ్చింది. వెంటనే అందులోంచి ఇరవై ఏళ్ళ అమ్మాయి వచ్చింది బయటికి.

అది చూసి ఆశ్చర్యపోయిన అప్పారావు ఇలా అనుకున్నాడు.

"అబ్బా. ఈసారి వచ్చినప్పుడు మా ఇంటిదాన్ని తీసుకొచ్చి ఈ మిషన్ ఎక్కించాలి."

—ఎ. రజనీ శకుంతల (హైద్రాబాద్)

ఇలాగే వదిలేస్తే బాబు భవిష్యత్తు సర్వనాశనం అయిపోతుంది.

క్రిష్ణకి చాలా అశాంతిగావున్నది.

అన్నం రుచించలేదు.

చాలా అశాంతిగా వున్నది. శారద వుద్యోగంలో చేరకముందు వుండే ప్రశాంత జీవితానికి యిప్పటి హడావిడి జీవితానికి తేడాని తీరిగ్గా చూచుకొంటున్నాడు.

శారద పదే పదే చెప్పిన మాటలు నూటికి నూరుపాళ్ళు నిజం.

"ఆర్థిక యిబ్బందులని ఎదురో వసం కోసం స్త్రీ వుద్యోగం చేస్తానన్న నేను హర్షిస్తాను, ప్రోత్సాహిస్తాను కూడా. అయితే ఆర్థిక అవసరాలు లేని వనిత పనిచేయకూడదు. చదువు అనేది విజ్ఞానం కోసం. దీపం అన్నది వెలుగుకోసంగానీ వొళ్ళు కాల్చుకోవడంకోసం కాదు. అలాగే చదువుకూడా. చదువుకున్నాం కాబటి వుద్యోగం చేయాలనికాదు. వుద్యోగం చేయకుండానే చదువుకి సార్థకత ని ఏర్పరచ వచ్చు.

ఆర్థికావసరాలు లేని స్త్రీలుకూడా ఏదో ఒక క్రేజ్‌తో జాబ్‌లు చేయడం వల్లనే యీనాడు దేశం యింత నిరుద్యోగ సమస్యని ఎదుర్కొంటున్నది. మంచి సంపాదనగల భర్త వున్న భార్యలు జాబ్ చేయకూడదు. అటువంటి స్త్రీలకి జాబ్ యివ్వకుండావుంటే దేశంలో యింత తీవ్రమైన నిరుద్యోగ కాటకం వుండనే వుండదు.

జాబ్ చేసేవారి పిల్లలలో డిసిప్లెన్ అనేదే వుండదు...."

ఎంతబాగా ఆలోచించి చెప్పింది శారద. ఎంత రౌడీ మాటని యీ మూడు నెలల్లోనే బాబు నేర్చుకొన్నాడు. డాడీ అంటే భయపడే బాబు "....తంతాను" అని అన్నాడు.

ఇంతకన్నా నిదర్శనం ఏంకావాలి?

క్రిష్ణ పిల్లలవేపు చూశాడు.

పచ్చగా బొద్దుగా నవనవలాడుతూవుండే పిల్లలు వాడిపోయి చిక్కిపోయి వున్నారు. ఏడ్చి ఏడ్చి అలసి నీరసంగా నిద్రపోయారు. లాలించి, బుజ్జగించి, కథలు చెప్పి మురిపించి తినిపించే తల్లి లేదు. వాళ్ళేం తింటారు. అర్థాకలితోనే ఉంటున్నారు.

పసిపిల్లలకి తల్లి బుజ్జగించి తినిపిస్తేనే తింటారు.

అటువంటి తల్లిని సంపాదనకోసం బలవంతంగా పంపి పిల్లలని తను ఏడిపిస్తున్నాడు.

మనశ్శాంతి లేని సంపాదన ఎందుకు?

ఆఫీసు నుండి తను వచ్చేసరికి యిల్లంతా నీటుగా వుండి. తను, పిల్లలు శుభ్రంగా టాయ్‌లెట్ అయి, చిరునవ్వుతో స్వాగతం పలికేది. పిల్లలు సంతోషంగా "డాడీ...డాడీ...." అని కేరింతలు కొట్టేవారు.

ఇప్పుడైతే తనను చూసినా లక్ష్యం వుండటంలేదు. చిరునవ్వుతో ఎదురొచ్చే భార్య వుండటంలేదు. వెంట వెంటే తిరిగి కబుర్లు చెప్పుతూ వేడి వేడి కాఫీ టిఫిన్ యిచ్చే భార్య లేదు. అంతా చప్పగా చల్లారిపోయిన వంటకాలు రుచీ పచీ అసలు వుండటంలేదు. బయటికి పోవాలనే ధ్యాసే అధికం కావడం వలన వంటమీద శ్రద్ధ తగ్గి రుచి లేకుండా పోతోంది.

తలచుకునేకొద్దీ గుండెలు బ్రద్దలవుతున్నవి.

* * *

మామూలు ప్రకారం తెల్లవారుఝామునే మెలకువ వచ్చేసింది శారదకి. లేచివంటటిఫిన్ చేసి పరిగెట్టాలిగా. పిల్లల వేపు చూసింది.


మా ఆంధ్రభూమి పాఠకులకు పోటీదారులకు ఆనందాన్ని కలిగించే క్రొత్త సినీ క్విజ్
ఈ పోటీలో అభిమానులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

మీ అభిమాన సినీ నటుడు శ్రీ శోభన్‌బాబు గారిచే బహుమతి ప్రదానం

బహుమతి రూ. 5,555లు గెలవండి ✻ ఆల్ కరెక్టుకి రు 5,000 యివ్వబడును.

(ఎ) అతిశీఘ్ర సంఖ్యలో ఎంట్రీలు పంపిన వారికి మాత్రమే రూ 555లు. (బి) ముందుగా ఆఫీసుకి చేరిన 20 ఎంట్రీలకు "ఆంధ్రభూమి పత్రిక" ఉచితంగా యివ్వబడును.

✻ ఎంట్రీ ఫీజు రూ 3.00లు పంపించండి ✻ ముగింపు తేది 25-4-1982

✻ గమనిక: ఈ గుర్తు ఉన్న వాటి కొని సమాధానాలు యివ్వబడినవి. వాటిలో మీకు నచ్చిన సమాధానాలు వరుసగా తెల్ల కాగితంపై వ్రాసి పంపించండి.

(1) "ఎన్.టి.ఆర్." ఈ పాత్రలో బాగా నటిస్తారు............శ్రీకృష్ణుడు/శ్రీరాముడు
(2) "ఎ. ఎన్. ఆర్." ఈ పాత్రలో బాగా నటిస్తారు............తాగుడు/శలంగారం
(3) "శోభన్" పాత్ర బాగుంది ఈ చిత్రంలో............కార్తీకదీపం/వంశగౌరవం/మనుషులు మారాలి
(4) "సుజాత" మంచి పేరు సంపాదించుకొంది ఈ చిత్రంలో............ధర/సుజాత/గోరింటాకు
(5) "చిరంజీవి" బాగా నటించారు ఈ చిత్రంలో............పున్నమినాగు/మొగుడు కావాలి/ఇంటికి రత్నాలేవు
(6) కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఈ చిత్రం బాగుంది............అడవిరాముడు/వేటగాడు/కొండవీటి సింహం

✻ పోటీ నిబంధనలు: (ఎ) విజేతలు ఎక్కువ యున్నచో వారి వివరాలతో, ఫోటోలతో, ఆంధ్రభూమిలో ప్రచురిస్తాము. (బి) బహుమతి ఒకరికంటే ఎక్కువయున్న యెడల అందరికీ సమానంగా పంచబడును (సి) ఫలితాల లిస్టుకొరకు 0 75 పైసలు స్టాంపులు కవరులో పెట్టి పంపించండి. (డి) M.O. కాకుండా ఎంట్రీలు ముగింపు తర్వాత వచ్చిన ఎంట్రీలు పోటీ స్వీకరించబడవు. (ఇ) I.O.B. లాటరీలో సీలు చేయబడిన సొల్యూషన్‌తో సరిపడినవారికి బహుమతి యివ్వబడును మీ ఎంట్రీలు ఈ క్రింది అడ్రసుకే పంపించండి.

SRI SATYA SRINIVASA ENTERPRISES
(GOVT. REGD.)
SAMALKOT — 533 440 E.G. Dt. (A.P.)
ORGANISER: PUTTA SRINIVASA RAO, B.Com.

వేడిన కౌగిళ్లు బిగువుగా మారాయి. తల వంచి [illegible] నుంచి దిగజారుతుంది. క్రిష్ణ పెదవులు ఆమెని చుట్టి మెడకి లాక్కున్నాయి.

గుండెలమీద వాలింది శారద.

ఆమెను ప్రేమగా నిమురుతోంది అతని చేయి.

ఆ స్పర్శకి పరవశంగా కొంచెంసేపు అలానే వుండిపోయింది. కానీ కర్తవ్యం గుర్తు కొచ్చింది. పరీక్షల రోజులు. కాస్త పర్క్ ఎక్కువగానే వుంటున్నది. ఆలశ్యం అయిపోతుందని భర్త చేతులనుండి విడిపించుకోబోయింది. ఆ చేతులు యింకా బిగుసుకొన్నాయి.

"టైము అవుతోంది. నే వెళ్ళాలి" నెమ్మదిగా అంది.

"నన్ను క్షమించు శారదా. డబ్బాశ పెట్టుకొని నిన్ను ఫోర్సు చేశాను. నొప్పించాను కాని....ప్రశాంతత అన్నదే కోల్పోయాను. అప్పుడూ నీవు చెప్పినా నాకర్థం కాలేదు. అనుభవిస్తేగాని తెలియలేదు. నీసంపాదన [illegible] పిల్లలు [illegible] వంటల మెత గోదావరి యీతలాగే వున్నది. శుభ్రమైన తిండికి, తియ్యటి మాటలకి మొహం వాచిపోయి వున్నాను. పెగ....శారదా.... నిన్న...బాబు....బాబు...నన్ను ఏమన్నాడో తెలుసా ?...గాం....గా తలతా" అవి అన్నాడు శారదా...క్రిష గొంతుక అతి దీనంగా వుంది.

ఆ మాటలు విన్న శారద వులిక్కిపడి తలెత్తింది భర్త గుండెలమీంచి.

క్రిష్ణ చటుక్కున లైటు వేశాడు.

నోటమాట రాక విభ్రాంతిగా భర్త వేపు చూస్తూ వుండిపోయింది.

లైటు కాంతికి బాబు, పాప లేచి కూర్చున్నారు. తల్లి పి చూసి యిద్దరూ చుట్టుముట్టేసి, అనేకానేక ఫిర్యాదులని తండ్రిమీద, పనిమనిషి మీద తల్లిమీద కలగా పులగంగా చెప్పసాగారు. దాని సారాంశం...ఆ చిన్నారి హృదయాలు తల్లి యింట్లో లేకపోవడం వలన చాల బాధ పడుతున్నాయి.

క్రిష కళాకారు సీటుతో సాయంకాలం [illegible] గంటలకి వచ్చాడు.

చల్లని వెన్నెల కురిసే చిరునవ్వులు చిందిస్తూ శారద భర్తకి ఎదురొచ్చింది.

ఇల్లంతా సర్దివుండటం వలన నీటుగా ప్రశాంతంగా వున్నది.

క్రిష్ణకి యింట్లో తిరుగుతూవుంటే స్వర్గంలో వున్నట్టు వుంది.

"పాపం ! పనిచేసే భార్యలున్న భర్తలు, వాళ్ళ పిల్లలు చాల దురదృష్టవంతులు, ఉదాహరణతో నా కళ్ళు తెరిపించావు శారదా ! భార్య అంటే, భర్తని సరైన మార్గంలో నడిపించే భార్యే భార్య.

"సంపాదన కోసం ఆశించకుండా వుంటే మగవాడికి కుటుంబ జీవితంలోని ఆనందం అర్థం అవుతుంది." మెల్లగా తనలో తాను మాటాడుతున్నట్లున్న క్రిష్ణ చెవులకి సంసార సంగీతం మృదు మధురంగా వినిపిస్తూ వుండటం వలన అతను భావనా ప్రపంచంలో తలమునకలైన ఆనందంలో మునిగివున్నాడు. ✱


# క్యాన్సర్ విముక్తి



ప్రస్తుతం విజయవాడలో నివసిస్తున్న శ్రీమతి బి. భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు వున్న నేను అనేక మంది క్యాన్సరు వైద్య నిపుణులు చేసిన బయోప్సి పరీక్షలు అన్నీ పూర్తి చేసిన తర్వాత నా ఎడమ రొమ్ములో క్యాన్సర్ బాగా పెరిగిపోయిందని నిర్ణయించారు. తదుపరి ఎన్ని చోట్లనో అనేక రకాల మందులు తీసుకొన్నప్పటికి నయమయే సూచన కనుపించలేదు. చివరికి జీవితం మీద విరక్తిచెంది నిరాశతో రోజులు గడుపుచుంటిని. ఈ సమయంలో ఒక పెదమనిషి ద్వారా డాక్టర్ ఎమ్. బాబూరావుగారు క్యాన్సర్‌కు ఆయుర్వేదంలో సరైన చికిత్స చేస్తున్నారని విని వారివద్దకు వెళ్ళి ఆయుర్వేద పద్ధతిలో చికిత్స చేయించుకొని వున్నాను. వీరి వైద్య నైపుణ్యం వల్ల 12 వారాలు ఆయుర్వేదంలో చికిత్స పొందిన తర్వాత నాకు సంతృప్తికరమైన ఆరోగ్యం పొందగలిగితిని. ప్రస్తుతం నేను విజయవాడలో నివసిస్తూ నా గృహ కృత్యాలు అన్నీ సక్రమంగా నెరవేర్చుకుంటూ పూర్తి ఆరోగ్యంతో ఆనందంగా వున్నాను. ఈ ఘోరమైన రోగం నుండి నన్ను కాపాడిన డాక్టర్ బాబూరావుకు నేను నా కుటుంబం కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాను.

జారీచేసినవారు :

**శ్రీమతి బి. భాగ్యమ్మ**

మొగల్‌రాయపురం, విజయవాడ-10.

| డాక్టర్ చిరునామా | ఫోన్ నెంబర్లు | సంప్రదించు రోజులు |
|---|---|---|
| డాక్టర్ ఎమ్. బాబూరావు, క్యాన్సర్ ఇన్‌ఫర్మరీ, 1-1-211/3. | | |
| చిక్కడపల్లి, హైదరాబాద్-20 | 64735 | ప్రతి గురు శుక్రవారం |
| కేరాఫ్ హోటల్ సుధార, ఉస్మాన్‌బాద్ టి. నగర్, మద్రాస్ | 445764 | ప్రతి శనివారం |
| కేరాఫ్ హోటల్ బృందావన్ ఎమ్.జి.రోడ్, బెంగుళూరు-1. | 53271 | ప్రతి ఆదివారం |
| కేరాఫ్ హోటల్ మిడ్‌టౌన్ (పశ్చిమ) | | ప్రతి బుధవారం |
| అంధేరి రైల్వేస్టేషన్ ఎదుట, బొంబే | 565734 | ఉ॥ 11 నుండి రాత్రి 7 గం. |